# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX YEAR OF OUR LORD JESUS CHRIST, 2024 NOVEMBER NO. 12


## THE HOLY BIBLE

**Please memorize this portion**

సామెతలు 26:1-10

1. ఎండకాలమునకు మంచు గిట్టదు కోతకాలమునకు వర్షము గిట్టదు అటువలె బుద్ధిహీనునికి ఘనత గిట్టదు.
2. రెక్కలు కొట్టుకొనుచు తారాడుచున్న పిచ్చుకయు దాటుచుండు వానకోవెలయు దిగకుండునట్లు హేతువులేని శాపము తగులకపోవును.
3. గుఱ్ఱమునకు చబుకు గాడిదకు కళ్లెము మూర్ఖుల వీపునకు బెత్తము.
4. వాని మూఢత చొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తరమియ్యకుము ఇచ్చినయెడల నీవును వాని పోలియుందువు.
5. వాని మూఢత చొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తరమిమ్ము ఆలాగు చేయనియెడల వాడు తన దృష్టికి తాను జ్ఞానిననుకొనును.
6. మూర్ఖునిచేత వర్తమానము పంపువాడు కాళ్లు తెగగొట్టుకొని విషము త్రాగినవానితో సమానుడు.
7. కుంటివాని కాళ్లు పట్టులేక యున్నట్లు మూర్ఖుల నోట సామెత పాటి లేకుండును.
8. బుద్ధిహీనుని ఘనపరచువాడు వడిసెలలోని రాయి కదలకుండ కట్టువానితో సమానుడు.
9. మూర్ఖుల నోట సామెత మత్తును కనుగొనువాని చేతిలో ముల్లు గుచ్చుకొన్నట్లుండును.
10. అధికముగా నొందినవాడు సమస్తమును చేయవచ్చును మూర్ఖునివలన కలుగు లాభము నిలువదు కూలికి వానిని పిలిచినవాడును చెడిపోవును.

## ✻ ఒకని భారముల నొకడు భరించుట! ✻

## BEARING EACH OTHER'S BURDEN!

గలతీ....6:2


గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు,
రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి




మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను, ఆయన ప్రేమ సరిహద్దులు, షరతులు మరియు వివాదములు లేనిది. 2024వ సంవత్సరములోని మొదటి 10 నెలలు మనలను కాపాడిన ఆయన కృప మరియు దయను బట్టి మేము దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆయన మమ్ములను నిరంతరము నడిపించును, మరియు ఆయన కృప ఎల్లప్పుడు చాలినంతగా ఉన్నది, మనము ఆయన పిల్లలమై యున్నాము.

ఆయన పిల్లలుగా ఉండుటకు దేవుడు మనలను పిలిచాడని బైబిల్ మనకు తెలియజేస్తుంది. ఎంతటి ధన్యత! అయితే ప్రాముఖ్యమైన ప్రశ్న ఏదనగా, ఆయన పిలుపునకు తగినట్లుగా మన జీవితము ఉన్నదా? అపొస్తలుడైన పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4 : 1వ వచనములో..... మీరు పిలుపబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనవలెనని మిమ్మలను బతిమాలుకొనుచున్నాము.... దీని అర్థమేమిటి? ఈ మాటలు నా మనస్సులో కొన్ని రోజులు మెదలుతూనే ఉండెను. ఆయన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుట అనగానేమి? మనము ఖచ్చితముగా ఏమిచేయుటకు పిలువబడ్డాము? దీనికి అనేక అంశాలు ఉన్నప్పటికి, ఒకదానిమీద నేడు మనము మనస్సును ఉంచుదాము.

సమాధానపరచువారు: దేవుని పిల్లలు

మనము మత్తయి 5:9 గురించి ఆలోచిద్దాము, సమాధానపరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు. ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా,

తరువాయి భాగము 3వ పేజిలో




## ప్రతిధ్వనించు పిలుపు

### క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.


★ Please Subscribe and Share ★

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...

REACHING NATIONS





యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి
ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు.
కీర్తనలు 34 : 8

క్రీస్తునందు ప్రియమైన దేవుని పిల్లలారా,

మీ మంచి జీవితము సమృద్ధిగా అభివృద్ధి చెందాలని దేవుని సంఘమునుండి మేము మీకు ఆశీర్వాదములను తెలియజేయుచున్నాము.

మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల జతపనివారికొరకు ప్రభువుకు మేము ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ఆటంకములు, రోగములు మరియు ఆర్థిక పరిస్థితులు కొన్ని విషయములలో మాకు అనుకూలముగా లేకపోయినప్పటికి, ఓడకేగాని మీలో ఎవని ప్రాణమునకును హానికలుగదని అపొస్తలుడైన పౌలు చెప్పినట్లుగా ( అపొస్తలుల.... 27 : 22) దేవుడు మమ్ములను కాపాడుచు మరియు నడిపించుచు ఉన్నాడు.

మా జతపనివారు అనారోగ్యముల నుండి కోలుకొనుటచేత స్థానికముగా కొన్ని ప్రయాణములు మేము చేయగలిగితమి, దేవుడు తన మాటల ప్రకారముగా మమ్ములను పైకి లేవనెత్తాడు, నీతిమంతుడు ఏడుమారులు పడినను తిరిగిలేచును.... సామెతలు 24 : 16. కాబట్టి నవంబర్ మాసమంతయు ఆశీర్వాదములతో నిండి ఉంటుందని మేము నిరీక్షణ కలిగియున్నాము.

మా తోటి పనివారైన సహోదరీమణులు సెరినా బెవిన్, సాజిని చెరియన్, రెవరెండ్. డాక్టర్. కె. ఆర్. రాజశేఖరన్, రెవరెండ్. డాక్టర్. విలియమ్ రాబర్ట్ మెక్క్విల్లన్, 16 భాషల ఉపసంపాదకులందరు, 16 భాషల సహకారులు, 16 భాషల కో- ఆర్డినేటర్లు, కార్యాలయ సిబ్బంది, సహకారులు మరియు మా ముద్రణాయంత్ర సిబ్బంది, ప్రతి నెల ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక ముద్రించబడుటలో సహకారులు అను మొదలగువారి కొరకు మీ ఆసక్తితో కూడిన ప్రార్థనలను మేము కోరుకొనుచున్నాము. ఈ ప్రజల క్షేమమువలననే, మేము క్రమముగా ఈ పత్రికను ప్రచురించుచున్నాము.

మా సంఘములలో, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, ముద్రణాయంత్రము, మీడియా పరిచర్య (యూట్యూబ్) మిషన్ కేంద్రములు మరియు కార్యాలయము అను మొదలగువాటిలో సేవచేయుచున్న మా జతపనివారిని మీ విలువైన ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనుము.

ప్రత్యేకముగా, మా పరిచర్య ఆర్థిక ఇబ్బందుల ద్వార వెళుచున్నదని మేము మీకు తెలియజేయుచున్నాము మరియు మా అక్కఱలను మేము తీర్చుకొనలేని స్థితిలో మేము ఉన్నాము, దయచేసి ప్రార్థించుము.

మీరందరు సమృద్ధిగా ఆశీర్వదించబడుదురుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు
*Pr. Alex Samson Sam*
*Pr. S. Sam Selva Raj*
(+91) 98410 71858 / (+91) 98412 71858
E.mail : sam@echoofhiscall.org

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

**దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు**

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్


1వ పేజి తరువాయి భాగము...

మనము దేవుని పిల్లలముగా పిలువబడుటకు కోరుకున్నట్లయితే మరియు మన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుటకు కోరుకున్నట్లయితే, మనము సమాధాన-పరచువారమైయున్నాము. ఇది దేవుని పిల్లల ముఖ్య గుణమై యున్నది. ఆయన మనలను సమాధాన-పరచువారిగా ఉండుటకే పిలిచాడు కాని సమస్యలు కలుగజేయువారుగా ఉండుటకు పిలువలేదు.

ఎఫెసీ 4:2 బోధించునదేమనగా, దేవుని పిల్లలుగా, ఒకరి భారములు ఒకరు భరించుట ద్వారా సమాధానపరుచువారుగా ఉండుటకు దేవుడు మనలను పిలిచాడు. దీనికి చేయుటకుగాను, మనము వినయము, సాత్వీకము మరియు దీర్ఘశాంతము గలవారమై యుండాలి. ఈ గుణములను మన విశ్వాసమును పంచుకొను తోటి విశ్వాసులతో మాత్రమే కాదు ప్రతిరోజు కఠినమైన మాటలతో మన ఓర్పును పరీక్షించువారితో మరియు గాయపరచు పనులుచేయువారితో పంచుకొనుట అనేది చాలా ప్రాముఖ్యమైనది. వాస్తవమునకు ఇది ఎంతో కష్టమైనది మరియు సవాలుతో కూడినది. ఈ మాటల ప్రకారము చేయడము కన్న మాటలు చెప్పడము చాలా సులువైనది. ఏదిఏమైనా, యేసును ప్రేమించువారు ఖచ్చితముగా ఇది చేయాలని బైబిల్ మనకు తెలియజేస్తుంది. అపొస్తలుడైన యాకోబు నొక్కి చెప్పినదేమనగా మనము వినువారు మాత్రమై యుండక వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండాలి.

## ఒకరి భారములు ఒకరు భరించుట!

కొలొస్సయి 3:13 మనకు సూచించు-నదేమనగా. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. ఒకరి భారములు ఒకరు భరించుటకు క్షమాపణ అనేది కావలసియున్నది. నిజముగా క్షమించుటకు, మనము ప్రేమను కలిగియుండవలసినవారమై యున్నాము మరియు దేవుని ప్రేమ లేకుండ, మనము పూర్తిగా క్షమించలేము లేక మరచిపోలేము. ఇది చాలా కష్టము, నేను దీనిని చేయలేను అని మీరు చెప్పవచ్చును. నేను కేవలము బావోద్వేగములు మరియు భావములతో కూడిన మనిషిని. ఇది నాకు అసాధ్యము. ఈ విషయములో మనము ఖచ్చితముగా దేవుని సహాయమును పొందుకొనవలసిన-వారమై యున్నాము - ప్రేమించుటకు మరియు క్షమించుటకు. ఒకరి భారములు ఒకరు పంచుకొనుట అనేది కేవలము ఒక సూచన కాదు లేక ఒక ఎంపిక కాదు, ఇది దేవుని ఆజ్ఞయైయున్నది. గలతీ.... 6:2 సెలవిచ్చునదేమనగా, ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి.

క్రీస్తు నియమమును నెరవేర్చుటకు, మనము ఖచ్చితముగా ఒకరి భారములు ఒకరు భరించుటలో సహాయము చేయాలి. ప్రతి వ్యక్తి సమస్యలను, సవాళ్లను, అధికమైన పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు, పాపముతో యుద్ధాలు, శారీరక మరియు ఆత్మసంబంధమైన శ్రమలు. ఏది ఏమైనా, ఈ భారములు మనము ఒంటరిగా భరించుటకు ఉద్దేశించబడలేదు, దీని కోసమే దేవుడు మనకు సంఘమును ఒక కుటుంబముగా ఇచ్చాడు. మనము క్రీస్తునందు ఒక శరీరముగా ఉన్నాము మరియు శరీరములోని ఒక అవయము బాధపడుచున్నప్పుడు అది శరీరమంతటి మీద ప్రభావము చూపుతుంది.

## సిలువ యొక్క ప్రతీకవాదము!

దేవునితో సమాధానము కలిగియుండుటకు మేము ఎల్లప్పుడు మనస్సును ఉంచుదుము, ఆయనతో మన సంబంధమును నొక్కి చెప్పుచు. ఏది ఏమైనా, సిలువ గుర్తు రెండు వరుసలను కలిగియున్నది. నిలువు వరుస దేవునితో మన సంబంధమును సూచిస్తుంది, అదే విధముగా సమాంతర వరుస ఇతరులతో మన సంబంధమును సూచిస్తుంది.

యేసుక్రీస్తు ఇచ్చిన రెండు ప్రాముఖ్యమైన ఆజ్ఞలు ఇదే విధమైన సారాంశముతో ఉన్నాయి. మొదటిది, నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప-వలెననునదియే మత్తయి 22:37, ఈ ఆజ్ఞ దేవునితో మన సంబంధమును గురించి మాట్లాడుతుంది (నిలువు వరుస). రెండవది..... నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము మత్తయి 22:39, మత్తయి 22:34-40 నుండి, ఇతరులతో మన సంబంధమును గురించి తెలియజేస్తుంది (సమాంతరపు వరుస).

మనలో అనేకులు దేవునితో మన సంబంధము విషయమై సంతృప్తి చెందుచున్నట్లుగా భావించుచున్నారు. మనము దేవుని ప్రేమించుదుము, ఆయన మాటను ప్రతి దినము చదువుదుము, ప్రార్థిస్తాము, ఉపవాసముంటాము, సంఘముగా కూడు-కుంటాము మరియు పరిచర్యలో పాలుపంపులు పొందుకుంటాము, పరిశుద్ధాత్ముడి వరాల విషయమై ప్రాముఖ్యత ఇచ్చుట. పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 12:8-10 వలె, ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ-ననుసరించిన జ్ఞానవాక్యమును, మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములను మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ బాషలును, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి.

అయినప్పటికి, ఆత్మఫలముల గురించి ఏమిటి? గలతీ.... 5:22-23 మనకు ఈ విధముగా జ్ఞాపకము చేస్తుంది, అయితే ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయ, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశా-నిగ్రహము....నేను తరచుగా గ్రహించినదేమనగా ప్రజలు వారి పరిచర్య మరియు దేవునితో సరియైన సంబంధము కలిగియుండుటకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వారి కుటుంబములను మరియు ఇరుగుపొరుగువారిని నిర్లక్ష్యము చేయుదురు. బైబిల్ సెలవిచ్చునదేమనగా దేవునితో మరియు ఇతరులతో అనగా ఈ రెండు సంబంధములు చాలా ప్రాముఖ్యమైనవి.

## సంఘ బాధ్యత!

మీరు మరియు నేను సభ్యులుగా ఉన్నటు-వంటి సంఘము మన ఇతర విశ్వాసుల భారములను భరించు విషయమై అత్యంత బాధ్యతను కలిగియున్నది.

సంఘములో ఒక సభ్యుడు అనారోగ్యముగా ఉన్నప్పుడు, అది మిగతావారందరిమీద ప్రభావము చూపిస్తుంది. ఇతరుల పట్ల జాగ్రత్త తీసుకొనడము అనగా కనికరము చూపడము మాత్రమే కాదు వ్యక్తిగతముగా మనము పాలుపంపులు పొందవలసియున్నది. మన చుట్టు ఉన్నవారు ఆరోగ్యముగా ఉన్నప్పుడు, మనము ప్రయోజనము పొందుతాము, మరియు మనము ఎప్పుడైతే ఆరోగ్యముగా ఉంటామో, సంఘమంతయు బలపరచబడుతుంది. దీనికి విరుద్ధముగా, మనము బాధపడుచున్నప్పుడు, మనకు సమీపముగా ఉన్నవారు, సంఘము కూడ ప్రభావమునకు గురవుతుంది.

గలతీ....6:2 చెప్పిన విధముగా, ఒకని భారముల నొకడు భరించి, ఈ విధముగా క్రీస్తు నియమమును నెరవేర్చుడి. ఈ ఆజ్ఞ చాలా స్పష్టముగా ఉన్నది-ఇది ఎంపిక చేసుకొనేది కాదు అయితే దేవుని కుటుంబములోని ప్రతి సభ్యుడికి ప్రత్యక్షమైన ఆదేశమై యున్నది. దాని ప్రకారముగా చేసినపప్పుడే, దేవుని పిల్లలవలె ఆయన పిలుపునకు తగినట్లుగా మనము నడుచుకుంటాము. ఏ విధముగా ఇతరులు ఒకరి భారముల నొకరు పంచుకున్నారో అను ఉదాహరణలు చూచుటకు లేఖనములవైపునకు తిరుగుదాము.

## దావీదు మరియు యోనాతాను!

దావీదు మరియు యోనాతాను మధ్య ఉన్న బంధము నిస్వార్థమైన ప్రేమ మరియు స్నేహమునకు ప్రసిద్ధిగాంచిన ఉదాహరణయై ఉన్నది. ఒకరోజు దావీదు రాజుగా తన స్థలమును తీసుకుంటాడు అని తెలిసినప్పటికి, ఆ స్థానమును తన స్వంతమైనదిగా యోనాతాను భావించవలసియున్నప్పటికి, అతడు దావీదును హృదయపూర్వకముగా ప్రేమించాడు. దావీదు పట్ల అతనియొక్క నమ్మకము చాలా గొప్పది ఏలయనగా అతడు తన స్వంత తండ్రియైన రాజైన సౌలునకు వ్యతిరేకముగా నిలిచాడు.

1 సమూయేలు 23, శక్తివంతమైన క్షణమును గురించి వ్రాసి యుంచినది. దావీదు జీఫ్ అను అరణ్యములో దాగి, సౌలుచేత కనికరములేకుండ తరుమబడుచున్నాడు, మరియు సౌలు అతనిని చంపుటకు నిర్ణయము తీసికొని యుండెను. అయినప్పటికి, బైబిల్ సెలవిచ్చునదేమనగా,.....దేవుడు దావీదును అతని చేతులలోనికి అప్పగించలేదు. 1 సమూయేలు 23:14. దేవుడు దావీదును కాపాడు-చుండెను.

ప్రియమైన స్నేహితులారా, ఎంతటి ఆదరణ కలిగించు సత్యమిది! దేవుడు దావీదు కాపాడినట్లయితే, ఆయన మనలను కూడ మన శత్రువులనుండి, మన పతనమును చూడాలని కోరుకొనువారినుండి కాపాడును. కొన్ని సమయాలలో, మనము నిరంతరము దాడికి గురవుచున్నామనే భావనకు లోనవ్వచ్చును, అయితే దేవుడు మనలను మన శత్రువులకు అప్పగించడు అన్న విషయమును మనము జ్ఞాపకము ఉంచుకోవాలి. మన మార్గములు ప్రభువునకు సంతోషమును కలిగిస్తు-న్నప్పుడు, ఆయన మన శత్రువులు మనకు మేలు చేసే విధముగా కూడ త్రిప్పగలడు. శత్రువు మనకు దగ్గరగా ఉండవచ్చును, అయితే దేవుడు తన అదుపులో సమస్తమును ఉంచుకున్నాడు. ఆయన మనలను ఎప్పటికిని వారి చేతిలో పడనివ్వడు.

దావీదు, ఆ సమయములో, భయముతో నివసించుచుండెను ఏలయనగా సౌలు అతనిని చంపుటకు వెంటాడుచుండెను. అతడు ఒంటరితన-మును, నిరాశను మరియు చింతను అనుభవించి-యుండవచ్చును, కుటుంబమునకు దూరముగా, అతని భార్యలు, అతని స్నేహితులు, మరియు అతని గృహములో ఉన్న సౌకర్యము అను మొదలగువాటికి దూరముగా ఉంటు అరణ్యములో దాగుకొని ఉన్నాడు. ఒంటరితనము అనేది బలీయమైన శత్రువై యున్నది, ఇది ప్రతికూలమైన ఆలోచనలు వేరుపారి కార్యరూపము దాల్చునట్లు చేస్తాయి. అయినప్పటికి, తన యొక్క చీకటి క్షణములలో కూడ, దేవుడు దావీదుతో ఉన్నాడు, మరియు ఆయన మనతో కూడ ఉన్నాడు.

దావీదు శారీరకముగా, మానసికముగా మరియు ఆత్మీయముగా బలహీనముగా ఉన్నప్పుడు, అతడు అరణ్యములో ఊహించనటువంటి దర్శకుడిని కలిగియుండెను. సౌలు కుమారుడైన యోనాతాను లేచి వనములో ఉన్న దావీదు నొద్దకు వచ్చి దేవుని బట్టి అతనిని బలపరచెను. 1 సమూయేలు 23:16. ఈ వచనము యొక్క మరి కొన్ని ఇతర అనువాదములను పరిశీలిద్దాము.

యన్. ఐ. వి. దేవుని యందు బలమును పొందుకొనుటకు అతనికి సహాయము చేసెను.

యన్. యల్. టి. దేవునిపట్ల అతని విశ్వాసములో బలముగా నిలిచెను.

కె.జె.వి. దేవునియందు అతని హస్తమును బలపరచెను.

ఆంప్లిఫైడ్. దేవునియందు అతనిని బలపరచెను.

క్లుప్తముగా చెప్పాలంటే, యోనాతాను తన ప్రియ స్నేహితుడైన దావీదును దర్శించుటకు అరణ్యా-ములోనికి వెళ్లి అతని ఆత్మను బలపరచాడు. అతడు ప్రోత్సాహపరచు మాటలను మాట్లాడి బలహీనతలో ఉన్న దావీదును బలపరచాడు. యోనాతాను దావీదును బావోద్వేగ విషయములో మాత్రమే కాదు, ఆత్మ సంబంధముగా బలహీనముగా ఉన్న దావీదును తన మాటలచేత బలపరచాడు. యోనాతాను మాటలు దావీదు జీవితము మీద ఎంతో లోతైన ప్రభావమును చూపించాయి. 1 సమూయేలు 23:17నందు, యోనాతాను సెలవిచ్చునదేమనగా.

నీవు ఇశ్రాయేలీయులకు రాజువగుదువు, నేను నీకు సపకారినౌదును, ఇది నా తండ్రియైన సౌలునకు తెలిసియున్నదని అతనితో చెప్పి దేవుని బట్టి అతని బలపరచెను.

దావీదుపట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికను యోనాతాను తిరిగి నిశ్చయముగా తెలియజేశాడు.

తరువాయి భాగము 6వ పేజిలో

నెహెమ్యా రెసిడెన్షియల్ బైబిల్ కళాశాల, చెన్నై
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
డిప్లమో ఇన్ థియాలజీ
మీడియమ్: హిందీ
అర్హత : 10వ తరగతి మరియు దానిపైన
సంప్రదించుటకు.
The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ONLINE CLASSES ARE AVAILABLE ★
అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 55 సంవత్సరములనుండి
సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1989

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## నవంబర్ 19 2024 నుండి 2024 డిశంబర్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

నవంబర్ 19. 2024-2025 యొక్క మొదటి సెమిస్టర్‌ను విజయవంతముగా పూర్తి చేసుకొని మా నెహెమ్యా బైబిల్ కళాశాలలో రెండవ సెమిస్టర్‌ను ప్రారంభము చేసుకొనుటకు మాకు సహాయము చేసినందుకు

నవంబర్ 20. 16 భాషలలో మా మాసపత్రికను మా ముద్రణాయంత్రములోనే ముద్రించి ప్రచురించి మరియు వాటిని మిషన్ ఫీల్డులకు పంపించుటలో సహాయము చేసినందుకు

నవంబర్ 21. బైబిల్ కోర్ మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులమీద ఆయన ఆశీర్వాదములను బట్టి

నవంబర్ 22. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖలలో మా ఆదివారపు కార్యక్రమములు సువార్త అందని వారికి సువార్తను అందించడములో సహాయము చేసినందుకు

నవంబర్ 23. పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను వ్యాపింపజేయుటలో మా సీనియర్ పాస్టర్ గారియొక్క కదలని సమర్పణను బట్టి

నవంబర్ 24. మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్యకు సమర్పణ కలిగిన ఉప సంపాదకులను మేము కలిగియుండుటలో ఆశీర్వదించి-నందుకు

నవంబర్ 25. మా ప్రార్థనా భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములపట్ల దేవుడు తన కృపను విస్తరింపజేస్తున్నందుకు

నవంబర్ 26. మాకు నిరంతరము సహాయము చేసే సహాయకులు మరియు మా పరిచర్యలో వారి చురుకైన పాలుపంపులను బట్టి

నవంబర్ 27. సమర్పణ కలిగిన మా సండేస్కూలు టీచర్లను బట్టి

నవంబర్ 28. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ పరిచర్య చైర్మన్ సహోదరుడు. ఎడ్వర్డ్ దురైని బట్టి

నవంబర్ 29. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్య ద్వారా సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొనివెళ్లుటలో ప్రభువు మాకు సహాయము చేసినందుకు.

నవంబర్ 30. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖలను ప్రభువు ఎక్కువమంది పిల్లలతో ఆశీర్వదించుచున్నందుకు.

డిశంబర్ 01. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను కాపాడుటలో ఆయన ఆశీర్వాదములనుబట్టి.

డిశంబర్ 02. మా శ్రేయోభిలాషులు, స్నేహితులు మరియు ఫీల్డు సహకారులను బట్టి.

డిశంబర్ 03. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కార్యక్రమములన్నిటి మీద ఆయన నడుపుదల మరియు ఆశీర్వాదములను బట్టి.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

డిశంబర్ 04. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు

డిశంబర్ 05. మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయుటలో సఫలత కొరకు

డిశంబర్ 06. పాస్టర్లు, మిషనరీలు మరియు ప్రపంచమంతట ఉన్న క్రైస్తవ సంస్థలన్నిటి కాపుదల కొరకు

డిశంబర్ 07. మా మాసపత్రిక కౌన్సిల్ సభ్యులకొరకు

డిశంబర్ 08. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులకొరకు

డిశంబర్ 09. ప్రపంచమంతట ఉన్న పెద్దలు మరియు యౌవనులలో ఆత్మహత్య అను ఆలోచన తీసివేయబడునట్లు

డిశంబర్ 10. తుపానులు మరియు ప్రపంచమంతట భూకంపములు అను ప్రకృతి విపత్తులు నిలిపివేయబడునట్లు

డిశంబర్ 11. మా సంఘ కౌన్సిల్ సభ్యుల కొరకు

డిశంబర్ 12. మా పాఠశాల కౌన్సిల్ సభ్యుల కొరకు

డిశంబర్ 13 ప్రపంచమంతట నూతన అంటు వ్యాధులకు వ్యతిరేకముగా దైవ కాపుదల కొరకు

డిశంబర్ 14. ప్రపంచమంతట ఉన్న క్రైస్తవ పరిచర్యలలో ఒక గొప్ప ఉజ్జీవము వచ్చునట్లు

డిశంబర్ 15. ప్రపంచవ్యాప్తముగా యుద్ధము మరియు ఉగ్రవాదమునకు గురియైన ప్రదేశములు సమాధానము మరియు ఐక్యత కలిగియుండునట్లు

డిశంబర్ 16. మా నెహెమ్యా బైబిల్ కళాశాల కౌన్సిన్ సభ్యులకొరకు

డిశంబర్ 17. అబద్ధపు బోధలు మరియు అబద్ధపు ఆశ్చర్యకార్యములనుండి విశ్వాసులు దైవిక కాపుదల పొందునట్లు

డిశంబర్ 18. మా వైద్యశాల పరిచర్య కొరకు

4వ పేజి తరువాయి భాగము...

తన తండ్రియొక్క తప్పులను గుర్తించడము అనేది యోనాతానుకు ఎంత కష్టముగా ఉండి ఉంటుందో ఊహించుము. సౌలు ఒక శక్తివంతమైన రాజై యుండవచ్చును, దావీదును చంపుటకు ఎంత కష్టపడ్డప్పటికి, దేవుని చిత్తమును అతడు ఆపలేక-పోయాడు. దావీదు తరువాయి రాజు అవుతాడని యోనాతాను గుర్తించాడు మరియు అతని క్రింద సేవచేయుటకు తన ఇష్టతను కనబరచాడు, దేవుని వాగ్దానము యొక్క నెరవేర్పును గుర్తించాడు. మనిషి యొక్క ఏ ఆలోచనయైనను, నరకము యొక్క ఏ తంత్రమైనను దేవుని ఉద్దేశములకు వ్యతిరేకముగా నిలువలేవు. యిర్మీయా 29 : 11వ వచనములో చెప్పబడిన విధముగా దేవుడు మనకొరకు ఒక ప్రణాళికను కలిగియున్నాడు, రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములో గాని హానికరమైనవి కావు.

యోనాతాను తన దారినుండి దావీదును ప్రోత్సాహపరచుటకు వెళ్లాడు, మనము ఇతరులను ప్రోత్సహిస్తే, వారు దేవునియందు బలవంతులు అగుదురని ఇది మనకు జ్ఞాపకము చేస్తుంది. ఎవరో ఒకరిని ప్రోత్సహించుటకు మీ దారి నుండి చివరిసారిగా వెళ్లిన దినము ఎప్పుడు? మనము తరచుగా మనలను మనము ప్రోత్సహించుటకు వెదకుదుము, అయితే ఇతరులు మన ప్రోత్సాహము అవసరమైనప్పుడు మనము సమయమును తీసుకొని అక్కడికి వెళ్లుచున్నామా? నేటి తీరికలేని ప్రపంచములో, ఇతరుల అక్కఱలను చూడకుండ నిర్లక్ష్యముగా ఉండుట సర్వసాధారణము అయినది. కొన్నిసార్లు ధనము పంపించుట సరిపోతుంది అనుకుంటాము, మరియు అర్థిక సహాయము ఎంత ప్రాముఖ్యమో, అదే విధముగా శారీరకముగా మరియు మానసికముగా అక్కడ ఉండుట అనేది సమాన ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

## బర్జిల్లయి!

బైబిలులో స్ఫూర్తినిచ్చే మరొక వ్యక్తి ఎవరనగా బర్జిల్లయి, ఈ వ్యక్తి వయస్సు కేవలము ఒక సంఖ్య అని తెలియజేశాడు. 2వ సమూయేలు 19:32 సెలవిచ్చు-నదేమనగా.

బర్జిల్లయి యెనుబది సంవత్సరముల వయస్సుకలిగి బహుముసలివాడై యుండెను. అతడు అధిక ఐశ్వర్యవంతుడు గనుక రాజు మహనయీములో నుండగా అతనికి భోజన పదార్థములను పంపించుచు వచ్చెను.

బర్జిల్లయి అనే పేరుగల మనుష్యుడిని మనము చూచుచున్నాము, అతని వయస్సు 80 సంవత్సరములు. తన కుమారుడి నుండి దావీదు, తన మనుష్యులతో అరణ్యములో పారిపోవుచున్నప్పుడు, అతడు భోజనము మరియు ఇతర అవసరతలు అక్కఱగా కలిగియుండెను. బర్జిల్లయి, ధనవంతుడు మరియు వయస్సులో ముసలివాడు దావీదుకు మరియు అతని అనుచరులకు సహాయమును పంపించుటకు ముందుకు అడుగు వేశాడు. వారు మహనయీములో ఉన్నప్పుడు అతడు వారికి ఆహారమును పంపించాడు, ఈవిధముగా దావీదు మరియు అతని మనుష్యుల భారములలో పాలుపంపులు పంచుకున్నాడు.

ఈ కథ మనకు ఏమి తెలియజేస్తుంది అనగా దయతో కూడిన పనులు లింగము, జాతి లేక వయస్సుతో పరిమితము కావు-ఇతరుల భారములను భరించుటలో ఎవరైనా పాలుపంపులు పొందుకొనవచ్చును. ప్రాముఖ్యముగా కావాలసినది ఏమిటనగా సిద్ధ మనస్సు మరియు కనికరము గల హృదయము. తాను చూపిన దయకు అతనికి ప్రతిఫలమును ఇచ్చుటకు తన రాజ్యమునకు దావీదు అతనిని తీసికొనివచ్చుటకు పంపినప్పుడు, బర్జిల్లయి దీనమనస్సుతో తృణీకరించాడు మరియు అతని వెనుక సహకారిగా ఉండుటకు మాత్రమే ఎన్నుకున్నాడు. అతని ప్రేమ మరియు శ్రద్ధ స్వార్థము-లేనివని ఈ సంఘటన మనకు తెలియజేస్తుంది, దావీదు కొరకు అక్కడ ఉండి, అతని బాధ మరియు ఇబ్బందిలో పాలుపంపులు పంచుకోవాలని అనుకున్నాడు.

## యేసు!

స్వార్థములేని ప్రేమకు యేసుక్రీస్తు కన్న మరొక గొప్ప ఉదాహరణ లేదు. ఆయన మనలను ఎంతగానో ప్రేమించాడు ఏలయనగా ఆయన మన పాపముల కొరకు చనిపోవుటకు పరలోకమును మరియు సింహాసనమును విడిచిపెట్టుటకు మరియు సిలువమీద చనిపోవుటకు ఇష్టపడెను. ఆయన మనలను గొప్ప చేయుటకు తనను తాను తగ్గించుకున్నాడు (కీర్తన 18:35). యేసు తనను తాను తగ్గించుకొని మనము ఆశీర్వదించబడాలని ఆయన శాపగ్రాహియాయెను. మనము మన తలలు ఎత్తుకొని నడుచునట్లు ఆయన మన అవమానమును భరించియున్నాడు. ఆయన బలియాగము ద్వార, మనము గొప్ప బహుమానమును స్వీకరించుకున్నాము. అదేమనగా పాపక్షమాపణ మరియు నిత్యజీవము. ఆయన మనకు చేసిన వాగ్దానము ఏమనగా, నేను నిన్ను ఎన్నడును విడువడు మరియు ఎడబాయడు (హెబ్రీ 13:5). ప్రభువు సెలవిచ్చు-నదేమనగా, అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను అతడు నా నామము నెరిగినవాడు గనుక నేనతని ఘనపరచెదను అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడైయుండెదను అతని విడిపించి అతని గొప్ప చేసెదను (కీర్తనలు 91:14-15). మన ఇబ్బంది సమయాలలో ఆయన మనతో ఉండి మన ప్రక్కనే నిలిచియుంటాడని దేవుడు మనకు నిశ్చయతను తెలుపుచున్నాడు. మన భారములను ఆయనతో పంచుకోవాలని యేసు మనలను ఆహ్వానించుచున్నాడు ఈ విషయమును మనము మత్తయి 11:28-30లో చూస్తాము.

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును.

తరువాయి భాగము 9వ పేజిలో

ECHO OF HIS CALL 1969-2019
REACHING NATIONS

నెహెమ్యా బైబిల్ సాయంకాల కళాశాల
చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.
అర్హత : 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
డిప్లమో ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు
మీడియమ్: తమిళ్
అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 55 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
సర్టిఫికేట్ ఇన్ మినిస్ట్రీ : ఒక సంవత్సరము
సంప్రదించుటకు. The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI-600 005, INDIA.
PHONE:(+91-44) 2852 8282, Cell: (+91) 98410 71852/95661 31858
E.mail: sam@echoofhiscall.org/website: www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించు నుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957,
CHEPAUK, CHENNAI-600 005.
Ph: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell: 98410 71852, 95661 31858
E.mail: biblecor@yahoo.co.in

## WANTED

## PRINCIPAL for

**CHRISTIAN MATRICULATION SCHOOL at Chennai.**

We need well qualified, experienced, dedicated, hard working and mission oriented Christian.

Apply to :
E.mail: biblecor@yahoo.co.in
WhatsApp: (+91) 97908 05460

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## పెన్సిల్ చాప యొక్క పాత కథ!

బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు.
సామెతలు 22 : 6

గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో నా 5వ తరగతి పూర్తిచేసుకున్న తరువాత, నేను పై తరగతికి ప్రమోషన్ పొంది ఉన్నత పాఠశాలలో ప్రవేశించాను. అక్కడ నాకు మొదటిసారిగా ఆంగ్ల అక్షరములు నేర్పించబడ్డాయి. పాఠశాల యొక్క మొదటి దినమున, తరగతి ఉపాధ్యాయుడు పెన్సిల్ మరియు నోట్ పుస్తకము మరుసటి దినమున తీసికొని రమ్మని విద్యార్థులందరికి ఆదేశించాడు. నేను ఇంటికి వచ్చిన వెంటనే, నేను నా తల్లితో ఈ అవసరమును గురించి మాట్లాడాను, నా తండ్రి ఇతర స్థలములో ఉండెను. నా తల్లి నా కొరకు నోట్ పుస్తకమును కొనుగోలు చేసెను గాని పెన్సిల్‌ను కొనుగోలు చేయలేకపోయెను. ఇరుగుపొరుగున ఉన్న మా బంధువులనుండి ఈ అక్కఱను తీర్చుటకు ఆమె అయిష్టముగా ఉండెను గనుక, ఆమె తన అసమర్థతను నాకు వివరించి పెన్సిల్ కొరకు ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రార్థించుటకు నాకు సెలవిచ్చెను.

ఆమె మాటలకు లోబడి, నేను రాత్రి సమయములో మోకరించి పెన్సిల్ కొరకు ప్రార్థించి వెళ్లి పడుకున్నాను. దేవుడు మరుసటి దినము ఉదయము వరకు ఎటువంటి పెన్సిల్‌ను ఇవ్వలేదు. ఇతర విద్యార్థులందరు ఉపయోగించుటకు పెన్సిళ్లను తీసుకొనివచ్చారు, అయితే నేను ఒక్కడినే టీచర్ ఆదేశమునకు లోబడి పెన్సిల్ తీసుకొని రాలేకపోయాను. కాబట్టి టీచర్ నాతో సంతోషముగా ఉండలేదు. మరుసటి రోజు పెన్సిల్ లేకుండ నేను పాఠశాలకు రాకూడదని ఆమె నాతో చెప్పినది.

గొప్ప బాధతో, నేను ఈ వార్తను నా తల్లికి చెప్పాను. అప్పుడు నా తల్లి నాతో - నా పెన్సిల్ ప్రార్థన విన్నందుకు ప్రభువైన యేసుక్రీస్తుకు స్తుతులు చెల్లించుము.

మధ్యరాత్రివరకు నేను కృతజ్ఞతలు చెల్లించుటకు ప్రారంభించాను. అయితే నేను పెన్సిల్ తీసుకొని పోకుండ పాఠశాలకు వెళ్లినట్లయితే, పాఠశాలలో నేను ఎదుర్కొనబోవు కష్ట సమయము మరియు శిక్ష గురించి ఆలోచిస్తు నేను నిద్రించలేకపోయాను.

నేను ఆశ్చర్యపోయే విధముగా, మధ్యరాత్రివేళలో ఎవరో ఒకరు వచ్చి తలుపు తట్టుచుండుట మేము అకస్మాత్తుగా విన్నాము. కొంతమంది దొంగలు తలుపు తట్టుచు ఉండవచ్చునని నా తల్లి నాతో చెప్పినది, ఇంటిలో పురుషులు లేని కారణముగా నేను నిశ్శబ్దముగా ఉండి వరుపు క్రింద పండుకొనుమని చెప్పినది.



తరువాత నా తల్లి పేరుతో కిటికి ద్వార పిలుచుచున్న శబ్ధమును మేము విన్నాము. ఆయన ఎవరో కాదు నా అంకుల్ శ్రీ. సెల్వమణి, ఈయన మా ఇంటినుండి 70 కిలోమీటర్ల దూరములో ఉన్న పలాయంకొట్టయ్ అని పిలువబడడిన ఒక టౌన్‌లో పోలీసు అధికారిగా పనిచేయుచున్నాడు. మేము సంతోషముతో తలుపును తీశాము. ఆయన మాకు చాలా బహుమతులు తీసుకొనివచ్చాడు అవేవనగా బిస్కట్లు, స్వీట్లు, బట్టలు అను మొదలగునవి, ఆయన ఈ విధముగా చేస్తు ఉండేవాడు. నేను ఒక ప్రత్యేకమైన బహుమతి సంచిని తెరచినప్పుడు, దానిలోపల నేను ఒక బాక్స్‌ను కనుగొన్నాను, ఎంతో ఆతురముగా నేను దానిని తెరచినప్పుడు, (చాలా ఖరీదైన నటరాజ్ పెన్సిళ్లను దాని నిండ కనుగొన్నాను, ఆ దినములలో అవి చాలా ఖరీదైన పెన్సిళ్లు). ఆ బాక్స్‌లో 24 పెన్సిళ్లు ఉండెను.

దేవుడైన యేసుక్రీస్తు నా ప్రార్థనలను వినడము మాత్రమే కాదు నా ప్రార్థనలకు జవాబును ఇచ్చాడు అని ఆ రాత్రి చెప్పుచు నేను గంతులు వేయుచుంటిని. అధిక సంతోషము ద్వార, ఆ రాత్రియంతయు నేను నిద్రించలేదు.

మరుసటి రోజు ఉదయమున, నేను సంతోషముతో 24 పెన్సిళ్లతో నిండిన బాక్స్‌ను తీసుకొని పాఠశాలకు వెళ్లాను, ఇతర విద్యార్థులు కేవలము ఒక పెన్సిల్ మాత్రమే తీసుకొని వచ్చారు. టీచర్ కోపముఖముతో నా దగ్గరికి వచ్చి ఏమైందని అడిగినది. పెన్సిల్ నిన్నటి దినములో మార్గమధ్యములో ఉండెను అయితే ఈ రోజు అది నా దగ్గరికి ఆశ్చర్యకరమైన మార్గములో చేరినది అని నేను చెప్పాను.

ఆమె నా వెనుక చాలా సంతోషముగా తట్టి విద్యార్థులకు ఈ విధముగా ప్రకటించినది అదేమనగా జీవముగల దేవుడు ఉన్నాడు ఆయన పేరు యేసుక్రీస్తు.

ప్రియమైన చదువరి, నేను ఏడు సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు ఇది జరిగినది, అయితే అనుభవము ఇంకను నా మనస్సులో తాజాగానే ఉన్నది. నాకు పెన్సిళ్లు సహాయము చేసిన అదే దేవుడు ఇప్పటికి సజీవముగా ఉన్నాడు. ఆయన నిన్న, నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు (హెబ్రీయులకు....13 : 8). కాబట్టి నేను నేటికిని నా గదిలో ఒక చిన్న చాపను ఉంచుకొని యున్నాను, దానిని నేను పెన్సిల్ చాపగా పిలుచుచున్నాను. ప్రతిరోజు నేను పెన్సిల్ చాపమీదికి తెల్లవారుజామునే వెళ్లి మూడు సార్లు ప్రార్థన చేయుటకు పయత్నిస్తాను, దీనిని నేను ఎంత తీరిక లేకుండ ఉన్నప్పటికి ప్రతిదినము చేయుదును మరియు నా అక్కఱన్నిటిని అదే దేవుడైన యేసుక్రీస్తుకు తెలియజేయుదును. ఇంతవరకు నేను ఆయన నుండి సూది నుండి అనేక మిని బస్సులు, పెద్ద భవనాలు మొదలగువాటిని ఈ పెన్సిల్ చాప ద్వారానే పొందుకున్నాను. కాబట్టి నేను ఈ ముగింపునకు వచ్చాను అదేమనగా పరిశుద్ధ గ్రంథమును మోసుకొని వెళ్లు చేతులు మరియు ప్రార్థించుటకు మోకరించు మోకాళ్లు ఎప్పటికిని ఓటమిని చవిచూడవు.

కాబట్టి నా పరిచర్యలో గత 55 సంవత్సరములు, నేను ధనమును సేకరించు ప్రాజెక్టును నిర్వహించలేదు లేక ఒక వ్యక్తి ఇంటి తలుపు దగ్గరకు నేను వెళ్లలేదు లేక మా పలురకములైన పరిచర్యల అక్కఱకొరకు ఎవరిని సమీపించలేదు. నా అక్కఱన్నిటికొరకు నా పెన్సిల్ చాపనుండియే ప్రార్థించాను నా దేవుడు నా ప్రార్థనలను విని నాకు ధనమును అనుగ్రహించాడు.

నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను ఫిలిప్పీ....4:13.

************

6వ పేజి తరువాయి భాగము...

ఆయన సిద్ధముగా ఉన్నాడు మరియు మనము ఆయన దగ్గరకు వచ్చి మన చింతలు, బాధలు, ఓటములు, మరియు భయములు అను మొదలగువాటిని ఆయనకు తెలియజేయాలని కోరుకొనుచున్నాడు. ఈ రోజు మీరు ఆయన దగ్గరకు వస్తావా మరియు ఆయన నీ భారములలో పాలుపంచుకొననిమ్ము?

యేసు మన భారములను భరించును మరియు మన కొరకు ప్రార్థించుటకు సంఘ కుటుంబ సహకారమును మనము కలిగియున్నాము. ఎవరో ఒకరి జీవితములో యోనాతాను వలె ఉండుటకు మనము మార్గములను వెదకవలసియున్నది.

## 1. ఇతరుల కొరకు ప్రార్థించుట!

ప్రార్థన ఒక శక్తివంతమైన సాధనము. మనము ఒకరి కొరకు ఒకరము ప్రార్థించుకొనగలము. ఒకరు పాపముతో పోరాడుచుండుట మనము చూచినట్లయితే, వారిని విమర్శించుటకు బదులుగా, వారికొరకు ప్రార్థించుము మరియు వారితో కలసి ప్రార్థించుము. వారితో కలసి నడువుము. మీరు ఒకరితో అసంతృప్తిగా ఉన్నట్లయితే, వారి కొరకు యథార్థముగా ప్రార్థించుటకు ప్రారంభము చేయుము, అంతేగాని వారిని గురించి ఇతరులతో చెడుగా మాట్లాడకుము.

## 2. వినుట!

కొన్నిసార్లు, ప్రజలు వారు చెప్పేదానిని వినువారు కావాలని కోరుకొనుచున్నారు. వారు సలహాకొరకు ఎదురుచూడటము లేదు లేక వారి సమస్యలనుండి పరిష్కారము కొరకు చూడటము లేదు- కేవలము కనికరము కలిగిన చెవితో వినాలని కోరుకొనుచున్నారు. అది కుటుంబ సభ్యుడైనా కావచ్చును, స్నేహితుడు, లేక నీకు బాధ కలిగించిన వ్యక్తికూడ అయి ఉండవచ్చును. వినుట ప్రజలు కోరుకొనుచున్నప్పుడు చక్కగా వినువారై యుండుము.

## 3. అక్కఱలను తీర్చుట!

అటువంటి విశ్వాసము క్రియల ద్వార ప్రదర్శించబడాలని యాకోబు మనకు బోధించు- చున్నాడు. ప్రార్థన మరియు కేవలము వినుట సరిపోవు, ఇతరులు వారి అక్కఱలను తీర్చుకొనునట్లుగా సహాయము చేయుటకు మనము మార్గములను కనుగొనవలసినవారమై యున్నాము. ఇది ఎల్లప్పుడు ధనము అక్కఱతో కూడుకొన్నది కాదు- మనము మన నైపుణ్యములను, మంచి అనుభవము, మరియు ఇతరులకు సహాయము చేసి నడిపించుటకు జ్ఞానమును అను మొదలగువాటిని ఉపయోగించగలము.

## 4. సాంకేతిక పరిజ్ఞానము!

ఉద్దేశము కొరకు సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుము. కష్ట సమయము ద్వారా వెళుచున్న యెవరో ఒకరికి ప్రోత్సాహపరచు వాక్యమును పంపించుము లేక వాయిస్ వర్తమానమును పంపించుము. ప్రార్థించుము లేక బలపరచబడు వర్తమానమును పంపించుము, మీరు అక్కడ శారీరకముగా లేకపోయినప్పటికి, మీ మాటలు శక్తివంతమైన ప్రభావమును చూపిస్తాయి. బైబిల్ వచనమును పంచుకొనుము లేక ఇబ్బంది పడుచున్న వారికి ప్రోత్సాహము కలిగించు మరియు లేవనెత్తే సాధారణమైన వర్తమానమును పంపించుము.

## 5. సంఘము కొరకు శ్రద్ధను చూపుము!

మీ సంఘము యొక్క క్షేమమును పరిశీలించుట అనే దానిని అలవాటుగా చేసుకొనుము. సంఘముగా ఒక సభ్యుడు కూడుకొనలేదంటే, వారికి ఫోన్ చేసి అడుగుము, నేను నీ కొరకు ప్రార్థన చేయగలనా? నీకు సహాయము చేయుటకు ఏదైనా ఉన్నదా? మన సహోదరులు మరియు సహోదరీమణులు సంఘ కుటుంబములో సభ్యులని వారు నిశ్చయముగా తెలుసుకొననిమ్ము.

## 6. సేవచేయుట!

చివరగా, మీరు ఏ విధముగా సేవ చేయగలరో ఆ విధముగా ఇతరులకు సేవచేయుటకు అందుబాటులో ఉండుము, యేసు చేసినట్లే చేయుము. సేవచేయుటకు అవకాశములు ముగింపు లేకుండ ఉన్నాయి, అయితే ఇతరుల భారములను భరించుటకు మార్గములను కనుగొని వారితో పాలుపంచుకొనుము మరియు దేవుని పిల్లలవలె మీ పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుము.

************


## కావలయును

చెన్నైనందు ఉన్న

క్రైస్తవ మెట్రిక్యులేషన్ పాఠశాలకు

### ప్రిన్సిపాల్

కావలయును.

చక్కని అర్హత, అనుభవము, సమర్పణ, కష్టపడు స్వభావము మరియు మిషన్ మీద మనస్సు కలిగిన క్రైస్తవుడిని మేము అక్కఱ కలిగియున్నాము.

ధరఖాస్తు చేసుకొనుము:

E.mail: biblecor@yahoo.co.in

whatsApp: (+91) 97908 05460

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-   జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th NOVEMBER, 2024

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**